


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

26 సెప్టెంబర్,2024 గురువారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### 8 ఏళ్లకే అరుదైన రికార్డు నెలకొల్పిన

# నల్గొండ అబ్బాయి




**నల్గొండ-నవభూమి:** అలా ఓ ఎనిమిదేళ్ల బుడతడు ఒకటి కాదు రెండు కాదు దేశంలోనే అన్ని రాష్ట్రాల రాజధానుల పేర్లు గుర్తు పెట్టుకుని అవలీలగా చెప్పేస్తున్నాడు. %దీఎ: ుబజుౄఖుఎఱ ణవంఎ ఎ 25 ూవజ్ 2024 4:00 ూవీ% వయసుకి ప్రతిభకు ఎటువంటి సంబంధం లేదు. కొన్నిసార్లు చిన్నపిల్లలు ఎంతో ప్రతిభ కనబరిచి మనల్ని ఆశ్చర్య పరుస్తూ ఉంటారు. ఎన్నోసార్లు వీళ్ళు తమ ప్రతిభతో సరికొత్త రికార్ డులు కొలుపుతారు. అలా ఓ ఎనిమిదేళ్ల బుడతడు ఒకటి కాదు రెండు కాదు దేశంలోనే అన్ని రాష్ట్రాల రాజధానుల పేర్లు గుర్తు పెట్టుకుని అవలీలగా చెప్పేస్తున్నాడు. మరి ఇంతకీ అబ్బాయి ఎవరో తెలుసుకుందాం పదండి.. స్కూల్లో చదువుకునే టైంలో చాలామందికి ఇష్టమైన సబ్జెక్ట్ సోషల్. ఎందుకంటే ఎంత చదువుకున్నా గుర్తుపెట్టుకోవడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది. మరి ముఖ్యంగా రాష్ట్రాల పేర్లు, వాటి రాజధానుల పేర్లు గుర్తు పెట్టుకోవడం చాలా కష్టం. అలాంటిది ఒక ఎనిమిదేళ్ల కుర్రాడు తక్కువ సమయంలో దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల పేర్లను నేర్చుకున్నాడు. దీంతో అతనికి రికార్డులో స్థానం దక్కింది. నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ పట్టణానికి చెందిన డాక్టర్ నవీన్ కుమార్ శ్వేత దంపతుల కొడుకు మను శ్రీరామ్. స్థానికంగా ఉన్న ఓ సంస్కృతి పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న పిల్లవాడు చిన్నతనం నుంచే అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తూ వచ్చాడు. %ూశ్రీంశీ =ఝుఽ% - రాజ్ భవన్ కా...రాజకీయ పార్టీ కోసమా ? దేశంలో రాష్ట్రాల రాజధానుల పేర్లు చెప్పే పిల్లలు చాలామంది ఉన్నారు కానీ ఈ అబ్బాయి స్పెషాలిటీ ఏమిటంటే వీటన్నిటి పేర్లు కేవలం 15.8 సెకండ్లలో చెప్పేస్తాడు. అందుకే అతనికి దేశంలో ని వేగంగా అత్యంత తక్కువ సమయంలో ఈ ఘనత సాధించిన వ్యక్తిగా ప్రపంచ రికార్డ్స్ లో చోటు దక్కింది. ఇంతకుముందు ఇటువంటి రికార్డు ఎవరూ నెలకొల్ప లేదా అన్న అనుమానం మీకు రావచ్చు. గతంలో ఈ రికార్డ్ 19 సెకండ్ల వ్యవధిలో స్థాపించడం జరిగింది. అయితే ఎక్కడ తడబడకుండా 15.8 అవధిలో ఈ రికార్డును బ్రేక్ చేసి శ్రీరామ్ సరికొత్త రికార్డును నెలకొల్పాడు. అతి చిన్న వయసులో రికార్డు నెలకొల్పిన శ్రీరామ్ ప్రతిభను ఎందరో ప్రశంసిస్తున్నారు. అతని గెలుపు వెనక అతని తల్లిదండ్రుల కృషి ఎంతో ఉందని.. ఇటువంటి వారు సమాజానికి సందేశాన్ని అందిస్తారని మెచ్చుకుంటున్నారు.

### యువతిపై అత్యాచారం హత్య కేసులో ముగ్గురు

# నిందితుల అరెస్టు

డిఎస్పి రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 25:-** యువతిపై సామూహిక అత్యాచారం, హత్య చేసిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దామరచర్ల మండలం పుట్టలతండాకు చెందిన హైదరాబాద్ లో ప్రైవేట్ ఉద్యోగం యువతీని పుట్టలతండాకు చెందిన యువకుడు రూపావత్ నాగు మూడేళ్లుగా ప్రేమిస్తూ పెళ్లి చేసుకుంటానని నమ్మించి అతని తల్లి, బావతో కలసి ఈ నెల 14న హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తూ యువతీ మృతదేహాన్ని తండా శివారులోని పొలంలోని వేలాడ దీశారని తెలిపారు. హైదరాబాద్ నుండి వచ్చిన ఆమె పెళ్లి చేసుకోవాలని నిలదీయగా పథకం ప్రకారం మాట్లాడుదాము అంటూ పొలాల వద్దకు తీసుకెళ్లి ముందు ఆమెను నాగు అత్యాచారం చేయగా, ఆతని బావ కూడా చేయడంతో ప్రతిఘటించడంతో నాగు, ఆతని తల్లి బుజ్జీ, బావ క్రాంతి తీవ్రంగా కొట్టడంతో యువతీ చనిపోగా అక్కడే చెట్టుకు వెలాడ దీసి ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆయన తెలిపారు. నాగు, బుజ్జీ, క్రాంతి లను అరెస్టు చేసి స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలించారని తెలిపారు. ఈ కేసులో అనుమానితులు రూపావత్ చందు, రూపావత్ రంగా, రూపావత్ భాష్య, రూపావత్ మణి, రూపావత్ శ్రీరాంలపై లోతుగా విచారణ కొనసాగుతున్నట్లు తెలిపారు. నిందితులను మరింత విచారణ చేసేందుకు పోలీస్ కస్టడీ కోసం కోర్టురును కోరనున్నట్టు తెలిపారు. నిందితులను చాకచక్యంగా అరెస్టు చేసిన సీఐ కె. వీరబాబు, వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవికుమార్ లను అభినందించారు.

# రాష్ట్రంలో గాడితప్పిన విద్యారంగం




3

## పంచాయతీ ఎన్నికల సమావేశాన్ని బహిష్కరించిన కార్యదర్శులు



2

# అక్రమ నిర్మాణాన్ని తొలగించి ప్రభుత్వ పాఠశాల దారిని యధావిధిగా కొనసాగించాలి

### రోడ్డుపై రాస్తారోకో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు







**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 25** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ప్రభుత్వ జడ్పిహెచ్ఎస్ పాఠశాల కు చెందిన చిన్న గేట్ ఉన్న రహదారిని అక్రమంగా కబ్జా చేసి గోడకట్టారన్న నేపథ్యంలో బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి రోడ్డుపై రోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లౌడియా రాజు హాజరై విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలకు రహదారి ఉన్న నేపథ్యంలో పక్కవారు అక్రమంగా గేటును తొలగించి గోడ నిర్మాణం చేసిన నేపథ్యంలో గతంలోఅధికారులకు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు తాత్కాలికంగా అట్టి నిర్మాణాన్ని నిలిపివేసిన కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకుండా దారిని కొనసాగించకుండా జాప్యం చేస్తున్నారని ఆయన అన్నారు. వెంటనే అక్రమ నిర్మాణాన్ని తొలగించి ఆయన డిమాండ్ చేస్తారు లేని పక్షంలో విద్యార్థులకు కలిసి కలెక్టరేట్ నీ ముట్టడిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు గంగాదేవి సాయినాథ్, కార్యదర్శి పెద్దగోని పరమేష్, నాయకుల వికాస్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు గ్రహీత అంగన్వాడి టీచర్ సుజాతను సన్మానించిన కౌన్సిలర్ రమాదేవిశ్యాం

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 25:-** మిర్యాలగూడ అర్బన్ 96 అంగన్వాడీ కేంద్రాలలో హనుమాన్ పేట అంగన్వాడీ కేంద్రంను ప్రథమ స్థానంలో నిలిచి,ఉత్తమ ఉపాధ్యయురాలు అవార్డు పొందిన నేమాని సుజాతను హనుమాన్ పేట వార్డు మున్సిపల్ కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యామ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిఫారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో హనుమాన్ పేటను ఆదర్శ వార్డుగా నిలిపి మాత శిశు పోషణ, చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ గర్భిణీలకు ఆసరాగా నిలిచి నార్మల్ ప్రసవాలకు ఆసరాగా నిలిచిన సుజాతకు అవార్డు లభించడం, వార్డుకు ప్రత్యేక గుర్తింపుకు శుభాకాంక్షలు తెలిపారు సెలవు కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ తిరుమలేశ్వరి, మంగ ఆయా అలదాస్ నవ్య పాల్గొన్నారు



## పంచాయతీ ఎన్నికల సమావేశాన్ని

# బహిష్కరించిన కార్యదర్శులు

◆ సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తా...సబ్ కలెక్టర్ నారాయణ అమిత్



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 25:-** గ్రామపంచాయతీ ఎన్నికలపై బుధవారం ఏర్పాటు చేసిన సమావేశానికి కార్యదర్శులు బహిష్కరించారు. డివిజన్ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యదర్శుల సమావేశాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు స్థానిక ఎఆర్సి గార్డెన్స్ లో ఏర్పాటు చేశారు. సమావేశానికి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ అధికారులు హాజరు కాగా డివిజన్ వ్యాప్తంగా ఉన్న కార్యదర్శులందరు వచ్చారు. వచ్చిన వారు తమ కార్యదర్శిని సస్పెండ్ చేశారని ఇందుకు జిల్లా వ్యాప్తంగా 850 మంది కార్యదర్శులు నిరసనగా సామూహిక సెలవులో ఉన్నామని పాల్గొనలేమని తమ గోడు వినిపించారు. పంచాయతీల్లో నిధులు లేకున్న అప్పులు చేసి పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ చేస్తున్నామని ఆర్థికంగా ఇబ్బందుల పాలై, మానసికంగా క్షోభ అనుభవిస్తున్నమని ఆవేదన వ్యక్తం చేశారు. చెత్తా చెదారం తొలగించేందుకు ట్రాక్టర్ ఉన్న డీజిల్ కు పైసలు లేవన్నారు. తమకు రూ.30వేలు జీతం వస్తున్న అందులో నుండి ఖర్చు చేశామని, అయినా పనులు చేయడం లేదని ఆరోపణలు ఎదుర్కొంటున్నామని, సస్పెన్షన్ లకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సావధానంగా విన్న సబ్ కలెక్టర్ అమిత్ ప్రభుత్వానికి కార్యదర్శుల సమస్య నివేదిస్థామని పేర్కొన్నారు. కీలక పంచాయతీ ఎన్నికల సమయంలో చర్చించి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, తమ కార్యాలయంలో సమస్యలపై చర్చించుదామని వారికి తెలిపారు. సమావేశానికి తహసీల్దార్ ఎన్.హరిబాబు, డిఎల్పిఓ రాఘవరావు, ఎంపీడిఓలు ఎం.శేషగిరిశర్మ, శారద, కృష్ణమూర్తి, పద్మ. ఎంపీఓ రమేష్, శౌకత్ అలిలు పాల్గొన్నారు.



# దోపిడీ దొంగల ముఠా అరెస్టు

**సూర్యాపేట -నవభూమి:** సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు శివారులోని వెల్లటూరు కాలనీలో బ్రిక్స్ వ్యాపారి తమ్మిశెట్టి వెంకయ్య ఇంట్లో ఈ నెల 19వ తేదీ తెల్లవారుజామున దోపిడీకి పాల్పడిన దొంగల ముఠాలోని ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు.నిందితుల నుంచి ఆరున్నర తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి, రూ.38 వేల నగదు, నేరానికి వినియోగించిన కారుతోపాటు ఐదు చరవాణిలు, ఇతర మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లాకు చెందిన వేమవరపు నాగరాజు, వేమవరపు పుల్లారావు, భిక్షాలు, నల్గొండ జిల్లా వాసి రమావత్ మాత్రు, నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన చిక్కల ఆంజనేయులు, మేళ్లచెరువుకు చెందిన వేముల వెంకటేశ్వర్లు మొత్తం ఆరుగురు ఒక ముఠాగా ఏర్పడి ఈ నెల 19న వెల్లటూరులోని బ్రిక్స్ వ్యాపారి ఇంటి తలుపులు ధ్వంసం చేసి లోనికి ప్రవేశించారు. కత్తులతో బెదిరించి వ్యాపారి వెంకయ్య, అతని ఇద్దరు కుమార్తెలను బెదిరించి వారి ఒంటిపై ఉన్న బంగారు, వెండి ఆభరణాలతోపాటు రూ.50 వేల నగదును ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఏడు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. కోదాడ గ్రామీణ సీఐ రజితారెడ్డి తన సిబ్బందితో అనంతగిరి మండలం శాంతినగర్ వద్ద మంగళవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా ఐదుగురు వ్యక్తులు కారులో వెళుతుండగా అదుపులోకి తీసుకున్నారు. విచారించడంతో వెల్లటూరుతో దోపిడీకి పాల్పడినట్లు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. వేముల వెంకటేశ్వర్లు పరారీలో ఉన్నాడు. ఈ కేసులో కీలక సమాచారం అందించిన ఆటో డ్రైవర్ తిరుపతయ్యను ఎస్పీ సన్మానించారు. కేసు ఛేదనకు కృషిచేసిన అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐ రజితారెడ్డి, మేళ్లచెరువు, అనంతగిరి, కోదాడ గ్రామీణ, చింతలపాలెం ఎస్సైలు పరమేశ్, నవీన్, అనిల్‌రెడ్డి, సైదిరెడ్డి, సీసీఎస్ సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు.

## భార్య చేతిలో భర్త హతం

వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడన్న కారణంతో భర్తను భార్య హతమార్చిన ఘటన సూర్యాపేట మండలంలో మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట మండలం హనుమానాయక్ తండాకు చెందిన ధరావత్ కౌసల్య కొంతకాలంగా మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. భర్త ధరావత్ సైదా(45) అడ్డు తొలగించుకోవాలని ఈ నెల 17వ తేదీ రాత్రి సమయంలో అతని కణతపై గొడ్డలితో గాయపరిచి హత్య చేసింది. మద్యం మత్తులో తూలి చెక్క బల్ల అంచుపై పడి తీవ్రంగా గాయపడి మృతిచెందినట్లు అందరినీ నమ్మించింది. ఈ హత్యను చిన్న కుమారుడు వినోద్ చూడగా అతడిని బతిమిలాడి బయటకు చెప్పకుండా జాగ్రత్త పడింది. మరుసటి రోజు మృతుడికి అంత్యక్రియలు పూర్తి చేశారు. చిన్నకుమారుడు వినోద్ తల్లితో గొడవపడి విషయాన్ని తన సోదరుడు సాయికుమార్‌కు చెప్పాడు. సాయికుమార్ ఫిర్యాదు మేరకు గ్రామీణ ఎస్సై బాలునాయక్ కేసు నమోదు చేశారు. ఈ మేరకు మంగళవారం ధరావత్ కౌసల్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు గ్రామీణ సీఐ సురేందర్‌రెడ్డి తెలిపారు. హత్యకు ఉపయోగించిన గొడ్డలిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.



## పారిశుధ్యంలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

### స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో రోడ్లను ఉడుస్తున్న మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్







**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 25** భూదాన్ పోచంపల్లి పట్టణ అన్ని పారిశుద్ధంగా ఉంచుకోవడానికి ప్రజలు కూడా భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ కోరారు.బుధవారం పురపాలక సంఘమా ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 13వ వార్డులు ప్రజలచేత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ తో కలిసి ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సేవా కార్యక్రమంలో భాగంగా వార్డు పరిసరాలను చైర్మన్ ,కమిషనర్ స్వయంగా పరిశుభ్రపరిచి ,పారుశుభ్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది , తదితరులు ఉన్నారు.

## సామూహిక అనగాష్టమి వ్రతములు

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 25:-**రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో బుధవారం శ్రీ అనగాష్టమి వ్రతాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో నాగసాయి, దత్తాత్రేయ విగ్రహాలకు అభిషేకంల అనంతరం భక్తుల సామూహికంగా వ్రతములు చేశారు. పెద్ద ఎత్తున దంపతులు పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు గుండ శ్రీనివాస్, గుడుగుంట నరేందర్, మట్టయ్య, సోమన్న, పందిరి సత్యనారాయణ, జగన్నాధరావు, జానకి రాముడు, రవి, కిరణ, విక్రం, వెంకన్న, అంజిబాబు, అరుణ, భాగ్యలక్ష్మి, పద్మ, చంద్రకళ, కళ్యాణి, భవాని శారద పాల్గొన్నారు.



### రాష్ట్రంలో గాడితప్పిన విద్యారంగం..

# గాలికి వదిలివేసిన సంక్షేమ రంగం

◆ ఎస్ఎఫ్ఐ దీక్ష శిబిరంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 25:-** ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టరేట్ ముందు చేపట్టిన దీక్షను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్ దండలు వేసి ప్రారరంభించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గాడితప్పిన విద్యారంగం మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని గోప్ప ఉపన్యాసాలు చేసిన రాష్ట్ర సిఎం దగ్గర ఉన్న విద్యాశాఖ నే సరైన మార్గంలో నడవకుంటే మిగతా శాఖల పని ఏవిధంగా వుంటుందని అన్నారు. మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేయకుండా పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ఏవిధంగా ముందు పోతాయని ప్రశ్నించారు. ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలని, దామరచర్ల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు ప్రహరి గోడ కళాశాల భవనాలు పూర్తి చేయాలన్నారు. దామరచర్ల మండల గిరిజన బాలుర గురుకుల పాఠశాల భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరారు. వేములపల్లి ఆదర్శ పాఠశాల, కళాశాల హాస్టల్ లో మాడుగులపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులను తిసుకోచ్చి ఈ విద్యార్థులను వేములపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్వయంగా విద్యార్థినీలు ఆందోళన చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే పోయిన సమ?స్య పరిష్కారం కాదా అని ప్రశ్నించారు. భవిష్యత్లో ఎస్ఎఫ్ఐ బలమైన ఉద్యమాలు చేయాలన్నారు.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బకాయిలో ఉన్న రూ. 8 వేల కోట్ల స్కాలర్ షిప్ తక్షణమే రిలీజ్ చేయాలని, రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మటిక్ చార్జీలు పెంచాలన్నారు. 3వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులకు 950రూపాయాలు8వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు 1050 రూపాయలు, ఇంటర్ డిగ్రీ పిజి కళాశాల విద్యార్థులకు 1,500 రూపాయలతో మూడు పూటలా భోజనం ఏవిధంగా సాధ్యం అవుతుందో సమాధానం చెప్పాలన్నారు. మిర్యాలగూడలో స్థానిక ఎమ్మెల్యే గురుకుల పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడంలేదని అసంతృప్తి వ్యక్తం చేయడం ఇందుకు నిదర్శనమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థులు అర్థాకలితో అలమటించకుండా వుండాలన్నా, పేద విద్యార్థుల చదువులు ముందుకు పోవాలంటే వేంటనే మెస్ కాస్మటిక్ చార్జీలు పెంచాలన్నారు. రాష్ట్రంలో అద్దె భవనాలలో నడుస్తున్న ఎస్సి, ఎస్టీ, బిసి,మైనార్టీ గురుకుల పాఠశాలల విద్యార్థులకు సుమారు 12వేల కోట్ల రూపాయలు అద్దె చెల్లిస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంపైన రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని నిద్ర పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేలుకోల్పేందుకు ఈ నెల 27న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ ముందు జరిగే విద్యార్థి మహాగర్జనకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని డిమాండ్ చేశారు. విద్యార్థులతో చెలగాటమాడితే ఈ ప్రభుత్వానికి గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బ్రతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మూడావత్ జగన్ కుర్ర సైదా నాయక్, పట్టణ కార్యదర్శి న్యూమన్, ప్రసన్న, దామరచర్ల, వేములపల్లి మండల కార్యదర్శులు వీరన్న నాయక్, పుట్ట సంపత్, నవదీప్, శ్రీకాంత్, దత్తు పాల్గొన్నారు.

# అమృత్ ఫలాలు

**రాజాపేట, -నవభూమి:** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం గ్రామాల్లో నీటి ఎద్దడి నివారించి, భూగర్భ జలాలు పెంపొందించేందుకు మిషన్ అమృత సరోవర్ పథకం కింద చేపట్టిన చెరువుల పూడికతీత పనులు సత్ఫలితాలిస్తున్నాయి.ఈ పథకం కింద జిల్లాలోని 14 మండలాల్లో 76 చెరువులను ఎంపిక చేశారు. ఇందులో 42 చెరువుల్లో పూడికతీత పనులు పూర్తి చేయగా, మిగిలిన 34 చెరువుల పనులు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలో పథకం తీరుతెన్నుల విషయమై వివరాలు క్లుప్తంగా..పద్నాలుగు మండలాల పరిధిలో..పథకంలో భాగంగా కొత్తగా నీటి కుంటలను తవ్వి నీటి వనరులను నిల్వ చేయాల్సి ఉంది. కుంటల నిర్మాణానికి స్థలాలు అనువుగా లేకుంటే, ఇప్పటికే ఉన్న కుంటలను, చెరువుల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు పథకంలో వీలు కల్పించారు. ఆ దిశగా అధికారులు కసరత్తు చేసి జిల్లాలోని 14 మండలాల్లో 76 చోట్ల నీటికుంటలు, చెరువులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఉపాధిహామీ, 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ పనులను చేపట్టాలని కేంద్రం స్పష్టం చేసింది. ఆ దిశగానే జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు కేంద్రం రూపొందించిన నిబంధనల ప్రకారం చెరువులను ఎంపిక చేసి పనులను చేపట్టారు. ఈ పథకం పనుల వల్ల ఉపాధి కూలీలకు అదనంగా పని దొరికే అవకాశం ఏర్పడింది.జలమట్టం పెంపునకు దోహదం: నాగిరెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి, యాదాద్రి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని మిషన్ అమృత్ సరోవర్ పథకం కింద జిల్లాలో మొత్తం 76 పనులను ఎంపిక చేశాం. అందులో సగానికిపైగా పనులు పూర్తయ్యాయి. మిగతా పనులు పురోగతిలో ఉన్నాయి. ముఖ్యంగా ఈ పథకం కింద చేపట్టే చెరువుల పూడికతీత పనులతో కూలీలకు ఉపాధి లభించడంతోపాటు భూగర్భ జలమట్టం పెంపునకు అవకాశం ఏర్పడుతుంది.



# అన్ని రకాల వరి ధాన్యానికి 500 బోనస్ ప్రకటించాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 25** రైతుల పండించిన అన్ని రకాల వడ్ల ధాన్యానికి 500 రూపాయలు బోనస్ చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్య కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు. మండలంలో బుధవారం శివ రెడ్డిగూడెం గ్రామంలో 13వ గ్రామ శాఖ మహాసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ లో భాగంగా పండించిన వడ్ల ధాన్యానికి 500 బోనస్ ఇస్తానని ప్రకటించి ఇప్పుడు మాట మార్చి కేవలం సన్న వడ్లకు మాత్రమే ఇస్తానని చెప్పడం సబబు కాదని ఆయన అన్నారు. కాగా భువనగిరి నియోజకవర్గం పూర్తిగా మూసి పరివారక ప్రాంతం కావడం వల్ల ఇక్కడ కేవలం దొడ్డు రకం వడ్ల పండుతాయని ఆయన అన్నారు. ఈ ప్రాంత రైతులు ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనతో పూర్తిగా నష్టపోతారని వెంటనే యధావిధిగా ఇచ్చిన మాట ప్రకారం పండించిన అన్ని రకాల వడ్లకు 500 బోనస్ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు ,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోటా రామచంద్రారెడ్డి ,మంచాల మధు, గ్రామ శాఖ వారాల వీరారెడ్డి, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, శాఖకార్యదర్శి వారాల మల్లారెడ్డి, ఎర్రబోలు వెంకటేశం, కళ్లెం లక్ష్మి నరసింహారెడ్డి ,వారాల సురేందర్ రెడ్డి ,వారాల జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వ భూమిలో రాత్రికి రాత్రే వరి నాటు

### వేసిన నాటును పగలు ట్రాక్టర్‌తో దున్నేసిన తహసీల్దార్ హరిబాబు

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 25:–** మిర్యాలగూడ పట్టణ శివారులో ఉన్న ప్రభుత్వ భూమిని మంగళవారం రాత్రి దున్నేసి వరి నాటు వేయగా, బుధవారం తెలుసుకున్న మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, రూరల్ పోలీస్ సీఐ కె.వీరబాబు పోలీస్, రెవిన్యూ సిబ్బందితో కలిసి ట్రాక్టర్ తో దున్నేసీ ధ్వంసం చేశారు. సర్వే నంబర్ 626లోని సుమారు 20 గుంటల భూమి ప్రభుత్వానికి చెందినది. దాన్ని ఆక్రమించుకుందామనే ఆలోచనతో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే వరి నాటు వేశారని తహసీల్దార్ హరిబాబు తెలిపారు. ఎవరు చేశారనేది విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు ఎవరు ప్రయత్నించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఉన్నారు.





## ఎనిమిది గ్రామాలకే

# పల్లెవెలుగు



**రామన్నపేట,–నవభూమి:** ఒక నాడు నియోజకవర్గ కేంద్రంగా, పంచాయతీ సమితిగా వెలుగొందిన కేంద్రం రామన్నపేట. ఎంత పేరు ప్రఖ్యాతలు ఉన్నా మండలంలోని అనేక గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం అందడంలేదు. మండల కేం ద్రం నుంచి అనేక గ్రామాలకు వెళ్లాలంటే ఆటోలను ఆశ్రయించాల్సిందే. సీరియల్ ప్రకారం తగినంత సం ఖ్య ఉంటేనే ఆ ఆటో కదులుతుంది. లేదంటే ప్రయాణికులకు గంటల తరబడి నిరీక్షణ తప్పని పరిస్థితి. కొవిడ్‌కు ముందు..30సంవత్సరాల క్రితం అనేక గ్రమాలకు తారు రోడ్డు లేని సమయంలో కూడా ఆర్టీసీ బస్సులు నడిచాయి. అనంతరం గ్రామాలకు తారు రోడ్డు సౌకర్యం కలిగింది. ఆటోలు ఎన్ని ఉన్నా.. ప్రజలు, విద్యార్థులు పల్లెవెలుగు బస్సులనే ఆశ్రయించే వారు. తొలినాళ్లలో గ్రామాల్లో రోజుకు ఏడెనిమిది టిప్పులు నడిచిన బస్సులు రాను రాను రెండు నుంచి, ఒక ట్రిప్పులకే పరిమితమై..2020వ సంవత్సరం కొవిడ్ పరిస్థితుల అనంతరం మొత్తం సర్వీసులు రద్దయ్యాయి. కేవలం ప్రధాన పట్టణాలకే పరిమితం కావడంతో పల్లెల్లో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ప్రధానంగా విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లడానికి ప్రైవేట్ వాహనాలను ఆటోలను ఆశ్రయిస్తున్నారు. మండల పరిధిలో 24గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 8 గ్రామాల్లో మాత్రమే బస్సు సౌకర్యం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. బస్సురాక..ఆటోలు అందుబాటులో లేక..మిగతా గ్రామాల ప్రజలు ఎక్కడికైనా వెళ్లేందుకు ప్రైవేట్ వాహనాలు లేదా కాలి నడకన రామన్నపేటకు చేరుకుని అక్కడి నుంచి బస్సు ప్రయాణం చేయాల్సిన పరిస్తితి. మండల కేంద్రానికి నల్లగొండ, భువనగిరి, చౌటుప్పల్ పట్టణాలతో పాటు, హైద్రాబాద్, ముంబయి మహానగరాలనుంచి రాకపోకలు సాగించే వారు ఎక్కువ. హైదరాబాద్‌కు రోజూ 250మంది వరకు రామన్నపేట నుంచి హైద్రాబాద్, తిరుపతి వరకు రైలు మార్గం ద్వారా రాకపోలకు సాగిస్తుంటారు. వీరంతా ఉదయం రైలు దిగగానే బస్టాండ్‌కు చేరుకుంటారు. వందల కిలోమీటర్లనుంచి సకాలంలో రామన్నపేటకు చేరకున్నా.. మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లేందుకు మండల కేంద్రంలో గంటల తరబడి నిరీక్షణ తప్పదు. గ్రామాల్లోకి వెళ్లేందుకు ఉపాధ్యాయులు, మండల కేంద్రానికి వచ్చేందుకు విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమయా నుకూలంగా బస్సులు రాక..ఆటోలు అందుబాటులో లేక సమస్య ఉతప్పన్నమవుతోందని పలువురు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై గతంలో ఈ ప్రాంతాన్ని సందర్శించిన రోడ్డు రవాణా శాఖ మం త్రికి విన్నవించగా రామన్నపేట నుంచి నిదానపల్లి మీదుగా భువనగిరికి, రామన్నపేట నుంచి కొమ్మాయిగూడెం వయా పెద్ద కాపర్తి మీదుగా హైదరాబాద్‌కు బస్సులు కొన్ని రోజులు నడిపారు. తదనంతరం డిపోలో బస్సుల కొరత ఉందని రద్దు చేశారు. గతంలో రామన్నపేట నుంచి అమ్మనబోలుకు బస్సు సౌకర్యం ఉండేది. ఈ సర్వీస్ ఆర్టీసీ సంస్థ తీసివేయడంతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడిగా పాలకుల నిర్లక్ష్యం ఆ గ్రామాల ప్రజలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు పట్టించుకోకపోవడంతో రామన్నపేట మండలంలోని పలు గ్రామాలకు ఏళ్ల తరబడిగా పల్లె వెలుగు గాలి సోకడం లేదు. దీంతో ఆ గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఆటోలతో పాటు ఇతర ప్రైవేట్ వాహనాలపై ఆధారపడుతున్నారు. తమ గ్రామాలకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం ప్రజలు పలుమార్లు ఆంధోళన కార్యక్రమాలు చేపట్టి డిపో అధికారులకు వినతిపత్రం ఇచ్చినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని పలువురు పేర్కొంటున్నారు. చదువుకు దూరం అవుతున్నాం..గతంలో గ్రామాల్లో నడిచే ఆర్టీసి బస్సులు రద్దు చేయడంతో ముఖ్యంగా విద్యార్థులం ఇబ్బందులకు గురవుతున్నాం. ఆర్థిక పరిస్థితి బాగాలేని అనేక మంది విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేక చదువుకు దూరం అవుతున్నారు. పాఠశాల వేళలో బస్సులు నడిపించాలని పలుమార్లు రామన్నపేట ఆర్టీసి బస్టాండ్ ఎదుట ఆందోళన చేశాం. నార్కట్‌పల్లి డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందించినా ప్రయో జనం లేకుండా పోయింది. పుట్టల ఉదయ్‌కుమార్, డిగ్రీ విద్యార్థి, దుబ్బాక గ్రామం బస్సుల కొరతే కారణం నార్కట్‌పల్లి డిపోలో బస్సుల కొరత కారణంగా మారుమూల గ్రామీణ ప్రాంతాలకు గతంలో నడిచిన బస్సు సర్వీసులను ప్రస్తుతం నడిపించలేకపో తున్నాం. డిపోకు త్వరలోనే కొత్త బస్సులు వచ్చే అవకాశం ఉంది. బస్సులు రాగానే య?థావిధిగా బస్సులు నడుపుతాం.

# సామాజిక తనిఖీలో బయటపడ్డ అక్రమాలు

**మాడ్గులపల్లి:–నవభూమి:** ఉపాధిహామీలో జరిగే చిన్నచిన్న లోపాలను సరిదిద్దేందుకే సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు ఏపీడీ నర్సింహారావు తెలిపారు. మాడ్గులపల్లి మండలంలోని 28 గ్రామాలకు సంబంధించి మూడో విడత సామాజిక తనిఖీలో భాగంగా మంగళవారం ప్రజావేదిక నిర్వహించారు. అందరు కలిసి పనిచేస్తేనే పథకం ముందుకెళ్తుందన్నారు. సుమారు 600 అభ్యంతరాలను గుర్తించామన్నారు. కొన్ని గ్రామాల్లో పనికి వెళ్లకున్నా.. వారి స్థానంలో కుటుంబ సభ్యులు చేసినట్లు డబ్బులు చెల్లించారన్నారు. మస్టర్ నిర్వహణ, ఇతర రికార్డులను సక్రమంగా రాయలేదన్నారు. ఆదివారాల్లోనూ పనిచేసినట్లు చూపించి చెల్లింపులు చేశారన్నారు. రైతులు మొక్కలు నాటినట్లు రికార్డుల్లో ఉన్నా.. క్షేత్రస్థాయిలో పరిశీలించగా.. అక్కడ పంటలు సాగుచేస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో జరిగిన పనిలో తప్పిదాలకు క్షేత్రసహాయకులు రూ. 8,300, టెక్నికల్ అసిస్టెంట్లు రూ.29,238, పంచాయతీ కార్యదర్శులు రూ.10,885, కూలీల నుంచి రూ.995 రికవరీ, మరో టీఏకు రూ.వెయ్యి జరిమానా వేసినట్లు తెలిపారు. జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాల్‌రావు, ఏవీవో గౌతమి, అంబుడ్స్ మెన్ గౌరి, తదితరులు



# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ జయంతి



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 25:–** పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మిర్యాలగూడ బీజేపీ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు బంటు సైదులు, కె. సత్యప్రసాద్, పట్టణ అధ్యక్షుడు టీ.హనుమంతరెడ్డి, దళిత మోర్చ అధికార ప్రతినిధి ఎడ్ల రమేష్, మంద శివ, శ్రేణులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో స్వచ్ఛ హి సేవా కార్యక్రమం



**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 25:–** కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ హి సేవా కార్యక్రమములో భాగంగా పారిశుధ్య పనులను, అవగాహన, మొక్కలు నాటే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసఫ్ బుధవారం నిర్వహించారు. పట్టణంలోని వివిధ వార్డులకు చెత్తా తీసుకుని వెళ్ళే వాహనాలు వస్తున్నాయా లేదా చెత్తా చెదారం ఎత్తుతున్నారా లేదా పరిశీలించి చిత్త శుద్ధితో పని చేయాలని సిబ్బందిని కోరారు. సీతారంపురంలో రోడ్ల కౌన్సిలర్ పందిరి అనిత వెంట మొక్కలు నాటారు. ఉర్దూ మీడియం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాన్ని కమిషనర్ నిర్వహించారు.

# మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌కు ఇద్దరు ఎస్ఐలు

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 25:–** మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ కు ఇద్దరు ఎస్ఐలను నియమిస్తూ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ ఆదేశాలు బుధవారం జారీ చేశారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో 11 మంది ఎస్ఐలను నియమిస్తూ జారీ చేసిన మిర్యాలగూడ రూరల్ స్టేషన్ ఎస్ఐ–1 గా సూర్యాపేట జిల్లా సూర్యాపేట టౌన్ ఎస్ఐ పి. లోకేష్ కుమార్ ను, ఎస్ఐ–2 గా ఎన్.సందీప్ రెడ్డిను అటాచ్ చేస్తూ అదేవిధంగా మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ కృష్ణయ్యను మాడగులపల్లి పోలీస్ స్టేషన్ కు, వన్ టౌన్ ఎస్ఐ వి.శేఖర్ ను అడవిదేవులపల్లి స్టేషన్ కు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# జీవితానికి 'మరమ్మతులు' చేసుకొని..!



**మిర్యాలగూడ, –నవభూమి:** మిర్యాలగూడ సబ్ జైలు డిప్యూటీ జైలర్ విష్ణువర్ధన్‌రెడ్డి తవన ఉండాలే కానీ ఏదైనా సాధించవచ్చని.. వాటి కెన్ని అడ్డంకులు ఎదురైనా పోరాటం చేయవచ్చని నిరూపించారు మిర్యాలగూడ సబ్‌జైలు డిప్యూటీ జైలర్ బుర్రి విష్ణువర్ధన్‌రెడ్డి. చదివేందుకు ఫీజులు చెల్లించే స్తోమత లేక ఇంటర్మీడియట్‌తోనే చదువు మానేసి.. పదేళ్లపాటు బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ.. దూరవిద్యలో మళ్లీ చదువును కొనసాగించి.. పోటీపరీక్షలు రాసి ఒకేసారి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు ఈ జైలర్. తన ప్రయాణం గురించి ఆయన వివరించారు.. ' మాది మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండల కేంద్రం. అమ్మానాన్న జానకిరెడ్డి, అహల్య. ఇంటర్మీడియట్ వరకూ మిర్యాలగూడలోనే చదివి.. అనంతరం హైదరాబాద్‌లో ద్విచక్రవాహన మరమ్మతుల దుకాణంలో చేరా. మెకానిక్ పని చేసుకుంటూనే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దూర విద్య ద్వారా డిగ్రీ పూర్తిచేశా. ఐసెట్‌లో సీటు సాధించి ఎంబీఏ 2013లో పూర్తి చేశాను. 2005 నుంచి 2015 వరకు బైక్ మెకానిక్‌గా పనిచేసినా.. స్నేహితుడి సాయంతో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యాను. మొదటి ప్రయత్నంలో ఎస్సై పరీక్ష రాయగా ఎంపికవలేదు. ఆ తరువాత నిర్దిష్ట ప్రణాళికతో కష్టపడి పలు పోటీ పరీక్షలు రాయటంతో పంచాయతీ కార్యదర్శి పరీక్షలో 74వ ర్యాంకు, గ్రూప్–4లో 63వ ర్యాంకు, బిల్‌కలెక్టర్ ఉద్యోగం, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు సాధించా. పంచాయతీ కార్యదర్శి ఉద్యోగంలో చేరి వేములపల్లి మండలం ఇసుకబాయిగూడెంలో 2019లో విధుల్లో చేరా. కొద్దిరోజులకే డిప్యూటీ జైలర్‌గా ఎంపికయ్యా. తమిళనాడులో శిక్షణ అనంతరం చంచల్‌గూడ, చర్లపల్లి కారాగారాల్లో విధులు నిర్వర్తించి ఇటీవల మిర్యాలగూడకు బదిలీపై వచ్చా. ప్రస్తుతం గ్రూప్–1 పరీక్షలకు సైతం సిద్ధమవుతున్నా.'..అని వివరించారు.

# ఆయనో బ్రహ్మ..!

**చింతపల్లి –నవభూమి:** ఆయన ఉలి పడితే.. ఎంతటి నిర్జీవమైన వస్తువులైనా జీవం పోసుకుంటాయి.. చదువు పెద్దగా లేకపోయినా.. కొద్దిగా నైపుణ్యం.. చేసే పనిపై మనసు..దానికి నిరంతర శ్రమ తోడైతే ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తున్నారు ముంజంపల్లి సోమబ్రహ్మాచారి.చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామ పంచాయతీ వెంకటేశ్వర నగర్‌కు చెందిన ఈయన.. ఆలయాలకు కావాల్సిన దేవుళ్ల విగ్రహాలను తయారు చేయడంతో పాటు రేగు గింజ సైజులో వివిధ



రూపాలను చెక్కుతూ ప్రతిభను చూపుతున్నారు. బాల్యం నుంచి చిత్రకళపై ఆసక్తిని పెంచుకొని గ్రామంలోనే నిత్య సాధనతో ప్రావీణ్యం పొందుతున్నారు.తాను ఊహించుకున్న రూపాన్ని చేతులతో వస్తువులుగా తీర్చిదిద్దుకున్నారు. ఇత్తడి, రాగి విగ్రహాలతోపాటు శిల్పాలు, ఆలయ ధ్వజస్తంభాలు, శిఖర కలశాలు, ముఖ తోరణాలు, విగ్రహ కవచాలు, కిరీటాలు, రాగి యంత్రాలు, దర్గాలకు, మొహర్రానికి సంబంధించి ఆభరణాలు తదితర వస్తువులను ఆయన సులువుగా తయారు చేయడంలో దిట్ట. ఈయన చేసినవి పలు విగ్రహాలు రాష్ట్రంలోని ఆయా దేవాలయాల్లో కనిపిస్తాయి.ప్రత్యేకతలు..ఏపీలోని ప్రముఖ క్షేత్రమైన విజయవాడ కనకదుర్గ ఆలయానికి కిలో వెండితో నవరత్న కిరీటం. ప్రకాశం జిల్లాలోని భైరవకొన త్రిముఖదుర్గ ఆలయానికి విగ్రహం. చింతపల్లిలోని శిర్డీ సాయిబాబా దేవాలయానికి కిరీటం. రంగారెడ్డి జిల్లా కందుకూరులో మేరీమాతకు వెండి కిరీటం, వెంకటేశ్వరనగర్‌లోని పలు దేవాలయాలకు శివ కవచం ప్రత్యేకంగా తయారు చేసి అందించారు. రేగు గింజ సైజులో ఉన్న వాటిపై ఓ వైపు గణపతి, మరోవైపు లక్ష్మిదేవి విగ్రహాలను చెక్కి పలు దేవాలయాల్లోని విగ్రహాలకు జీవం పోశారు.

# భూమాతను తీసుకొస్తున్నాం: మంత్రి



**నల్గొండ –నవభూమి:** ధరణి స్థానంలో భూమాతను తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిలో అనేక అక్రమాలు జరిగాయని, వీటిని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంతవరకు సమస్యలు పరిష్కరించేందుకు పనిచేస్తున్నామన్నారు.నల్గొండ తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. నల్గొండ పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు వేరు వేరుగా తహసీల్దారు కార్యాలయాలు ఏర్పాటు అవసరమని, ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాద%రి%నలు పంపాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డిని ఆదేశించారు. నల్గొండ తహసీల్దారు కార్యాలయం ఆధునికీకరణకు రూ.25 లక్షలు కేటాయించామన్నారు.జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం బాగుందన్నారు. రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా ధరణి దరఖాస్తుల పరిష్కారంలో ముందుందన్నారు. గత ప్రభుత్వ హయాం నుంచి నల్గొండ జిల్లాలో 27 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా కలెక్టర్ చొరవతో వాటిని పరిష్కరించి ఆ సంఖ్యను 4 వేలకు తీసుకొచ్చామన్నారు. పేదవారికి ఇబ్బంది కలిగిస్తే తన దృష్టికి తీసుకురావాలన్నారు.ఇన్‌ఛార్జి ఆర్డీవో శ్రీదేవి, నల్గొండ తహసీల్దార్ శ్రీనివాస్, పుర ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అద్దె ఇల్లు పొమ్మంది..సర్కారు భవనం దిక్కైంది

**నకిరేకల్, –నవభూమి:** నకిరేకల్: పాత తహసీల్ కార్యాలయ స్థలంలో ఉమాపతి మృతదేహం వద్ద బంధువులు నకిరేకల్ బొడ్రాయి బజార్‌లో అద్దెఇంట్లో నివాసం ఉంటున్న గోగికార్ ఉమాపతి (60) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు.మృతదేహాన్ని ఇంట్లో నుంచి తీసుకెళ్లాలని, ఇక్కడే ఉంచి అంత్యక్రియలు చేయవద్దని ఇంటి యజమాని తేల్చిచెప్పారు. చాలా కాలం నుంచి ఈ ఇక్కడే ఉంటున్నాం..ఇప్పుడు శవంతో ఎక్కడికి వెళ్లాలని ఎంత వేడుకున్నా..యజమాని అంగీకరించక పోవడంతో..ఆ నిరుపేద కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఆవేదనకు గురైంది. దగ్గరి బంధువు జి.పరమేశ్ స్థానిక కౌన్సిలర్ గాజుల సుకన్య, నాయకుడు శ్రీనివాస్‌ను ఆశ్రయించారు. పాత తహసీల్ కార్యాలయ స్థలం వద్ద మహాత్మాగాంధీ విగ్రహం పక్కన నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ పౌరసరఫరాల గోదాంలో పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి తాత్కాలిక ఆశ్రయం కల్పించారు. ఉమాపతి మృతదేహాన్ని గోదాం ముందు టెంట్‌కిందకు తరలించి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. కడచూపు కోసం వచ్చిన బంధువులు వర్షంలో తడుస్తూ అవస్థలు పడాల్సి వచ్చింది. ఉమాపతికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. వంట పనులు చేస్తూ జీవనం సాగించే ఆయన అనారోగ్యానికి గురై మృతిచెందారు.

